TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు — తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

**విలేఖరులు కావలెను...**

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

**9440555990**


పబ్లిషర్ : హైదరాబాద్ సంపుటి :01 సంచిక : 275 సోమవారం 09-06-2025 పేజీలు : 06 వేల : 05/-

# మాగంటి గోపీనాథ్ కన్నుమూత




**హైదరాబాద్ (మన వెలుగు) జూన్ 08 :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (62) ఆదివారం (జూన్ 8) ఉదయం కన్నుమూశారు. గత కొన్ని రోలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.45 నిమిషాలకు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. జూన్ 5వ తేదీన ఆయన నివాసంలో గుండెపోటు గురైయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటీన ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. గత 3 రోజులుగా ఆయన ఏఐజీలో గుండె సంబంధిత సమస్యలతో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. తొలుత కార్డియాక్ అరెస్టుకు గురైనట్లు గుర్తించిన వైద్యులు సీపీఆర్ చేయడంతో తిరిగి గుండె కొట్టుకోవడం ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిచారు. పైగా ఆయనకు కిడ్నీ సమస్యలు కూడా ఉంది. ఈ క్రమంలో 3 నెలల క్రితం కూడా ఏఐజీలో చేరి డయాలసిస్ చేయించుకున్నారు. తాజాగా గుండెపోటు రావడంతో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు.కాగా జూబ్లీహిల్స్ నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన మాగంటి రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. 2014, 2018, 2023 ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యవత అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ తర్వాత 2014 ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీచేసి మజ్లిస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌పై ఏకంగా 9 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో తొలిసారి ఘన విజయం సాధించారు. అనంతరం బీఆర్ఎస్‌లో మారి 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నేత విష్ణువర్ధన్‌రెడ్డిపై గెలుపొందారు. ఇక 2023 ఎన్నికల్లోనూ జూబ్లీహిల్స్ నుంచే మూడోసారి పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్‌పై గెలిచి సత్తా చాటారు. టీడీపీ నుంచి రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన ఆ తర్వాత బీఆర్ఎస్‌లోకి మారినా జనాల్లో చెరగని ఇమేజ్ ను సొంతం చేసుకున్నారు.అయితే మాగంటికి కుడి భుజంగా ఉన్న బోరబండకు చెందిన తన అనుచరుడు సర్దార్ ఆత్మహత్య చేసుకోవడం, అందుకు కారణమైన వ్యక్తిపై పోలీసులు చర్యలు తీసుకోకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై అస్వస్థతకు లోనైనట్లు సమాచారం. ఈ మేరకు కుంటుంబ సభ్యులు తెలిపినట్లు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వెల్లడించారు.

# చేప ప్రసాదం పంపిణీకి పోటెత్తిన జనం



**హైదరాబాద్ (మన వెలుగు) జూన్ 08:** హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సెంట్రల్ జోన్ డీసీపీ తెలిపారు. షెడ్లు, ఫ్లడ్ లైట్లు, క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఆస్తమాతో బాధపడుతున్న రోగులకు బత్తిన సోదరులు ఏటా ఉచితంగా చేప ప్రసాదం పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జూన్ 8, 9 తేదీల్లో చేప ప్రసాదం పంపిణీకి తెలంగాణ ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. చేప ప్రసాదానికి సంబంధించిన టోకెన్లను శనివారమే (జూన్ 7) నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో పంపిణీ చేయనున్నట్లు ప్రకటించడంతో జనం పెద్ద ఎత్తున పోటెత్తారు. అయితే టోకెన్ల పంపిణీ ప్రక్రియ ఆలస్యంగా మొదలవడంతో క్యూలైన్లో వేచిఉన్న వేలాది జనం అసహనం వ్యక్తం చేశారు. ఉదయం నుంచి క్యూలైన్లలో పడిగాపులు కాసిన జనం.. టోకెన్ల పంపిణీ స్టార్ట్ చేయగానే ఒక్కసారిగా ఎగబడ్డారు. వేల మందికి కేవలం 2 కౌంటర్లే ఏర్పాటు చేయడంతో జనం ఇబ్బంది పడ్డారు.మృగశిర కార్తె సందర్భంగా బత్తిన కుటుంబ సభ్యులు పంపిణీ చేసే చేప ప్రసాదం కార్యక్రమాన్ని ఆదివారం (జూన్ 8) తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆదివారం ఉదయం 10 గంటలకు పంపిణీ ప్రక్రియ ప్రారంభం కానుంది. యేటా మృగశిర కార్తెలో పంపిణీ చేసే ఈ చేప ప్రసాదం కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి ఆస్తమా బాధితులు పెద్ద సంఖ్యలో తరలి వస్తుంటారు. ఇప్పటికే పెద్ద మొత్తంలో జనం ఇతన రాష్ట్రాల నుంచి వచ్చి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కి చేరుకున్నారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. చేప ప్రసాదం కోసం ఈ సారి ఏకంగా 42 క్యూలైన్లను ఏర్పాటు చేశారు.చేప ప్రసాదం పంపిణీ నేపథ్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు ఆర్టీసీ 140 స్పెషల్? బస్సులను ప్రభుత్వం కేటాయించింది. 8వ తేదీన 60 , 9వ తేదీన 80 బస్సులు నడపనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ బస్సులో సాధారణ ఛార్జీలే ఉంటాయని ఆర్టీసీ తెలిపింది. అయితే ప్రయాణికుల సంఖ్యను బట్టి అదనపు బస్సులు నడిపే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఆస్తమా, అబ్బసం ,దగ్గు, దమ్ము లాంటి శ్వాసకోశ వ్యాధులు ఉన్న వారికి ఈ చేప ప్రసాదాన్ని ఇస్తున్నారు. సుమారు 170 సంవత్సరాలనుంచి చేప ప్రసాదాన్ని ఆస్తమారోగులకు పంపిణీ చేస్తున్నారు. రోగులు వారు సహాయల కోసం భోజనం వసతి ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు.

# ఈత సరదా చిన్నారుల ఉసురు తీస్తోంది



**ఆంధ్రప్రదేశ్ :** వేసవిలో సరదాగా గడిపేందుకు చిన్నారులు ఉత్సాహంగా చెరువులు, కుంటల్లో దిగి మృత్యువాత పడుతున్నారు. బంగారు భవిష్యత్ నీటిపాలు చేస్తున్న ఈ ఘటనలు వారి కుటుంబాలలో అంతులేని విషాదాన్ని నింపుతున్నాయి. గత 20రోజుల్లో జరిగిన మూడు ప్రమాదాలు కలచివేస్తున్నారు. వేర్వేరు ఘటనల్లో 17 మంది చనిపోవడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.గోదావరిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఆరుగురు జల సమాధి అయ్యారు. ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు నిర్విరామంగా శ్రమించి వారి మృతదేహాలను వెలికి తీశారు. సరదా కోసం వెళ్లి విగతజీవులుగా మారిన వారిని చూసి, మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెళ్లి ఇంట్లో ఊహించని విషాదం జరగడంతో%ొ% రెండు గ్రామాల్లో రోదనలు మిన్నంటాయి.ఈ విషాద సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగింది. అంబటిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో రెండు రోజుల క్రితం పెళ్లి వేడుక జరిగింది. ఆ వేడుక కోసం వచ్చిన బంధువుల పిల్లలు మేడిగడ్డ బ్యారేజ్ చూడ్డానికి వెళ్లారు. సరదాగా కాసేపు ఈత కొడదామంటూ అందులోకి దిగారు%ొ% ఇక గోదావరి లోతు గుర్తించని చిన్నారులు అందులో మునిగిపోయారు. అలా ఒకరి వెంట మరొకరు మొత్తం ఆరుగురు గల్లంతయ్యారు. ఇక కొన్ని గంటలపాటు శ్రమించిన ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వాళ్ల మృతదేహాలను వెలికితీసింది.ఏపీలోని అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి దారుణమే చోటుచేసుకుంది. అరకులోయ ఏజెన్సీలోని చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు బాలురు మృతిచెందారు. సరదాగా స్నేహితులతో గడిపేందుకు వెళ్లి మృత్యువాత పడ్డారు. దీంతో కుటుంబ సభ్యుల రోధన వర్ణణాతీతం.మొన్నామధ్య కోనసీమ జిల్లా ముమ్మిడివరంలోనూ పెను విషాదం జరిగింది. గోదావరిలో ఈతకు వెళ్లి ఎనిమిది మంది చనిపోయింది. వాళ్లు కూడా ఓ ఫంక్షన్‌కి వెళ్లి అట్నుంచి సరాదాగా ఫ్రెండ్స్‌తో ఈతకు వెళ్లారు. నీళ్లలోకి దిగి ఆడుకుండా లోతు గుర్తించలేకపోయారు. ఒకరిని, మరొకరు కాపాడే ప్రయత్నంలో ఎనిమిది మంది చనిపోయారు.ఈ వరుస ప్రమాదాలు ప్రభుత్వాలను ప్రశ్నించేలా చేస్తున్నాయి. ప్రమాదం జరిగితే హడావుడి చేసే రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం తర్వాత ఎందుకు పట్టించుకోవట్లేదన్న విమర్శలు వెల్లివెత్తున్నాయి. బోర్డులను ప్రదర్శించడం, తగిన హెచ్చరికలు జారీచేయడంలాంటి లేకపోవడం ఆగ్రహం తెప్పిస్తోంది. కనీసం వేసవిలోనైనా కొంతమేర ముందుస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే కొంతవరకు చిన్నారులను కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందని బాధిత తల్లిదండ్రులు వాపోతున్నారు.

# తెలంగాణ నూతన మంత్రుల

# నియామక ఎంపిక అభినందనీయం

**- బిసి,ఎస్సీ వర్గాలకు సముచిత స్థానం కల్పించడం హర్షనీయం**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ**



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) జూన్ 08 :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిని ఎంపిక చేసి, బీసీ ఎస్సీ సామాజిక వర్గాలను గుర్తించి అత్యంత ప్రాధాన్యత కల్పించిన కాంగ్రెస్ అధిష్టానా నికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసి పట్ల లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నూతన మంత్రులుగా నియామకమైన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారా యణ, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, మేరు కుల సంఘం అధ్యక్షుడు రాపర్తి వినోద్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికొక ఛత్రపతి శివాజీ తయారు కావాలి

**- శివాజీ మహారాజ్ సేవ సమితి ఆధ్వర్యంలో బోర్గాంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ**


**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 08 :** ఇంటికొక ఛత్రపతి శివాజీ తయారు కావాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా శివాజీ మహారాజ్ సేవ సమితి ఆధ్వర్యంలో బోర్గాంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శివాజీ పట్టాభిషేక్తులై న రోజు, హిందూ సామ్రాజ్య దినోత్సవం రోజున బోర్గాంలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతు, హిందూ ధర్మాన్ని సంరక్షిస్తూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసిన హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ వీరత్వం కలిగిన యువత దేశానికి కావాలన్నారు. హిందూ సమాజం పైన జరుగుతున్నా దాడులను, హిందూ ఆడబిడ్డలను లవ్ జిహాద్ పేరిట జరుగుతున్నా అన్యాయాలను ప్రతిఘటించా లన్నారు. ఛత్రపతిశివాజీని గొప్ప వీరుడిగా తీర్చిదిద్దిన తల్లి జిజీయా భాయ్ నేటి మహిళలకు ఆదర్శం అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ మందిరాలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నా యని ఆరోపించారు. కార్యక్రమంలో శివాజీ మహారాజ్ సేవా సమితి ఇందూర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ముజే లక్ష్మణ రావు, కార్యదర్శి రవి, కోశాధికారి జగన్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర యోధునికి అశ్రునివాళులు




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 08:** పత్రికా ప్రపంచంలో ఒక వెలుగు వెలిగిన అకుంఠిత కార్యదీక్షా తత్పరుడు చెరుకూరి రామోజీరావు ప్రథమ వర్ధంతిని భీంగల్ పట్టణానికి చెందిన కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ పాత్రికేయుడు, ప్రముఖ కవి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కంకణాల రాజేశ్వర్ రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ రామోజీరావు తెలుగు వారు గర్వించదగిన గొప్ప వ్యక్తి, బహుముఖ ప్రజ్ఞాశాలి, అక్షర యోధుడు, ఈనాడు సంస్థల వ్యవస్థాపక ఛైర్మన్, పద్మ విభూషణ్ రామోజీరావు అని కొనియాడారు. 1974లో ఈనాడు పత్రికను స్థాపించి పత్రికా ప్రమాణాల్ని కాపాడిన నిఖార్సైన సంపాదకుడు, ఎందరినో జర్నలిస్టులుగా తీర్చిదిద్దిన మహా యోధుడు అని అన్నారు.

# ఎస్కెఎన్ ఆర్ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ



**జగిత్యాల (మన వెలుగు) జూన్ 08 :** పట్టణంలోని శ్రీ కాసుగంటి నారాయణరావు డిగ్రీ కళాశాలలో 1997-2000 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన బీకాం విద్యార్థులు ఆదివారం సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో వారికి విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను కళాశాల సిబ్బందిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు తమ అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అలాగే 25 సంవత్సరాల క్రితం విద్యార్థులుగా కళాశాలలో ఆటపాటలతో నెమరు వేసుకున్నారు. అంతకుముందు అప్పుడు విద్యను అందించిన అధ్యాపకులను, సిబ్బందికి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాయికల్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ మోర హనుమండ్లు, అధ్యాపకులు చెన్నమనేని రాజేశ్వరరావు, చెన్న గణేష్,లక్ష్మణ్, నరేందర్, డాక్టర్ అర్వపల్లి రాజేశ్వర్ అవారి శంకరయ్య లతో పాటు ఉద్యోగ వ్యాపార విద్య వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ అప్పటి విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# జగిత్యాలలో ప్రముఖ వైద్యుని హఠాన్మరణం



**జగిత్యాల (మన వెలుగు) జూన్ 08 :** పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, నవీన ఆసుపత్రి నిర్వాహకులు నక్క నారాయణ (58) గుండెపోటుతో మృతి చెందారు. జగిత్యాలలో ఎండి ఫిజీషియన్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ నారాయణ హఠాన్మరణం స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన ఆకస్మిక మరణం పట్ల పలువురు డాక్టర్లు కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం వెలిబుచ్చారు. గతంలో డాక్టర్ నారాయణ గొల్లపెల్లి మండలం జడ్పిటిసి గా కూడా పని చేశారు. జగిత్యాల పట్టణంలోని సీనియర్ వైద్యుల్లో డాక్టర్ నారాయణ ఒకరు. ఆయన సాధారణ కుటుంబం నుండి వైద్యునిగా ఎదిగారు. ఆయన మరణం పట్ల సన్నిహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాగా వారికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

# అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన

## తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం యూత్ వైస్ ఛైర్మన్



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 08 :** తెలంగాణ రాష్ట్ర వంజరి సంఘం యూత్ వైస్ చైర్మన్ మరియు మెట్పల్లి లారీ ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సామాజిక సేవకుడు మెట్పల్లి ప్రాంతవాసి బొమ్మేలా శివ అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేశారు.మెట్పల్లి పట్టణంలోని లికేశవ హాస్పిటల్లి లో చికిత్స పొందుతూన్న గంగాధర్ (ముత్యంపేట్ గ్రామం) అను వ్యక్తికి అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ ప్లేట్లెట్స్ ఎక్కించాలని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత బొమ్మేల శివకి సమాచారం తెలుపగా శివ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది.శివ ఏ ప్రదేశంలో అయిన రక్తం, ప్లేట్లెట్స్, ప్లాస్మా అవసరం అని సమాచారం తెలిపితే తన సంత ఖర్చులతో కరీంనగర్, హైదరాబాద్ వంటి ప్రదేశాలలకి వెళ్లి రక్తదానం, కరోన సమయంలో ప్లాస్మా దానం చేసి రావడం జరిగింది. అత్యవసర సమయంలో మానవత్వంతో 20వ సారి రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన శివని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల సంధానకర్త ఉదయ్ కుమార్ వంజరి సంఘం సభ్యులు, లారీ ఓనర్స్ యూనియన్ సభ్యులు, స్నేహితులు, అభినందించారు.

# జగిత్యాల జిల్లా లో కలకలం రేపిన మర్డర్

**- కొండగట్టు మెట్ల మార్గం పక్కన కందకంలో పూడ్చిన మృతదేహం**

**- ఉప్పు రమణ రెడ్డి హత్యలో ఎనిమిది మంది ప్రమేయం...?**

**- పూర్తి స్థాయి దర్యాప్తుతో త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం : సీఐ నీలం రవి**





**జగిత్యాల ప్రతినిధి(మన వెలుగు) జూన్ 08 :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టుకు చెందిన ఉప్పు రమణ రెడ్డి (30) నీ హత్య చేసి కొండగట్టు గుట్టపైకి వెళ్ళే మెట్ల మార్గం పక్కన కందకంలో పూడ్చిపెట్టిన ఘటన కలకలం రేపింది.స్థానిక సీఐ నీలం రవి తెలిపిన వివరాల ప్రకారం మృతుని సోదరుడు ఉప్పు నిరంజన్ రెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా కొండగట్టు మెట్ల మార్గం పక్కన రమణ రెడ్డి నీ హత్యచేసి పూడ్చిపెట్టినట్లు ఆధారాలు లభించడంతో,ఈ హత్యలో ఎనిమిది మంది పాల్గొనట్లు ప్రాథమిక విచారణలో తేలిందని పూడ్చిపెట్టిన మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి నట్లు ఆయన తెలిపారు.పూర్తి స్థాయి విచారణ జరుగుతుం దని త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తామని సీఐ తెలిపారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల

## మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి దిగ్భ్రాంతి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 08 :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం బీ ఆర్ఎస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాగంటి గోపినాథ్ చేసిన కృషిని, ఆయన యువజన నేతగా, సినీ నిర్మాతగా సాధించిన విజయాలను గుర్తు చేసుకున్న జీవన్ రెడ్డి మాగంటి గోపినాథ్ కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

# రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేవరకు నిరంతరం కష్టపడతాను

- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ,మీనాక్షి నటరాజన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు
- భారత ప్రధానిగా రాహుల్ గాంధీ అయ్యేవరకు శ్రమిస్తాను
- తెలంగాణ రాష్ట్ర డిప్యూటి స్పీకర్ గా నియమితులైన డోర్నకల్ శాసన సభ్యులు,డాక్టర్ రామచంద్ర నాయక్





**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 08 :** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలను స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనా యక్ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,మీనాక్షి నటరాజన్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం మాట్లాడుతూ 2006లో రాజకీయ అరంగేట్రం చేసి ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటంతో ప్రజల మన్ననలు పొంది 2023 శాసనసభ ఎన్నికలలో 53,131 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారన్నారు.

**జీవిత విశేషాలు :** డాక్టర్ జాటోతు రామచంద్ర నాయక్06 మే 1974 బొమ్మకల్ గ్రామం, పెద్దవంగర మండలం, మహబూబాబాద్ జిల్లా లో జన్మించారు.రామచంద్రు నాయక్ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సమీపంలోని పెద్దవంగర మండలంలోని బొమ్మకల్ తాండలో జాటోత్ రాములు నాయక్ మారోణి బాయి గిరిజన దంపతులకు 06 మే 1974లో ఆనంద నామ సంవత్సరం స్వాతి నక్షత్రమున 2వ పాదం రాత్రి జన్మించారు.వీరి జీవిత భాగస్వామి డాక్టర్ ప్రమీల వీరికి సంతానం ఇద్దరు కుమారులు,శివ తరుణ్,శివ సాకేత్,1989 లో పదవ తరగతి,1991లో ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు లో ఇంటర్మీడియట్,1998లో ఉస్మానియా మెడికల్ కాలేజీ హైదరాబాదు నుండి యం బి బి ఎస్ ,2001లో ఉస్మానియా మెడికల్ కాలేజీ హైదరాబాదు నుండి యం.ఎస్ జనరల్ ఉత్తీర్ణులైనారు. ఆయన ఉస్మానియా నుంచి ఎంబీబీఎస్ తో పాటు ఎంఎస్ సర్జన్ పట్టాలు అందుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో శివసాయి ఆస్ప త్రిని స్థాపించి వైద్య సేవలు అందిస్తున్నారు

**రాజకీయ జీవితం :-** జాటోత్ రాంచంద్రునాయక్ రాజకీయాల పట్ల ఆసక్తితో తెలుగుదేశం పార్టీలో చేరి 2006లో టీడీపీ అనుబంధ వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పని చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014లో డోర్నకల్ నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు ఆ తర్వాత తెలంగాణలో మారిన రాజకీయ సమీకరణాల్లో భాగంగా ఆయనకాంగ్రెస్ పార్టీలో చేరాడు.జాటోతు రాంచంద్రునాయ క్ 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు. ఆయన 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి డి.ఎస్. రెడ్యా నాయక్ పై 53131 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచి 2023 డిసెంబర్ 15న ప్రభుత్వం ఆయనను ప్రభుత్వ విప్‌గా నియమించింది,పార్టీలో చురుకుగా పని చేస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణా రాష్ట్ర డిప్యూటి స్పీకర్ గా నియమించింది

**డోర్నకల్ నియోజక వర్గంలో సంబురాలు :-** డాక్టర్ రామచంద్ర నాయక్ తెలంగాణ రాష్ట్ర డిప్యూటి స్పీకర్ గా నియమితులైన సందర్భంగా డోర్నకల్ నియోజక వర్గంలోని అన్ని మండల గ్రామ లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాణసంచా పేల్చి,కేక్ కటింగ్ లు చేసి సంబురాలు చేసుకున్నారు

# తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ గా డోర్నకల్

## శాసన సభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్

- శుభాకాంక్షలు తెలియజేసిన డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 08:** తెలంగాణ రాష్ట్ర డిప్యూటి స్పీకర్ గా బాధ్యతలను స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ కు డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గునిగంటి కమలాకర్ శుభాకాంక్షలు తెలిపారు. 2006లో రాజకీయ అరంగేట్రం చేసి డాక్టర్ రామచంద్రనాయక్, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటంతో ప్రజల మన్ననలు పొంది 2023 శాసనసభ ఎన్నికలలో 53,131 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారన్నారు.రానున్న రోజుల్లో డోర్నకల్ నియోజక వర్గం మరింతగా అభివృద్ధి పదంగా ముందుకు సాగుతుందని తెలిపారు

# దళిత విలేకరి రోశయ్య పై జరిగిన దాడిని ఖండించిన బహుజన మేధావి డాక్టర్ వివేక్



**మహబూబాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 08 :** కురవి మండలంలో అయ్యగారి పల్లి చెరువు మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న సమయంలో జర్నలిస్టు రోశయ్య తన శరవాణి ద్వారా చిత్రీకరిస్తున్న సమయంలో జర్నలిస్టు రోశయ్య పై దాడి చేయడమే కాకుండా జెసిబి తో తొక్కి చంపేస్తా అనడంపై బహుజన మేధావి డాక్టర్ వివేక్ మండిపడ్డాడు.. జర్నలిస్ట్ రోశయ్యతో ఫోన్ ద్వారా మాట్లాడిన బహుజన మేధావి డాక్టర్ వివేక్ జరిగిన సంఘటనపై రోశయ్య ను అడిగి తెలుసుకున్నారు.. వృత్తి రీత్యా లో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న బండ్లను తన సేల్ ఫోన్ బంధించే క్రమంలో జర్నలిస్టు రోశయ్యపై పై దాడి చేయడం సరేనా పద్ధతి కాదన్నారు.నిజాలు నిర్ధారణ జరిగిన తర్వాత రోశయ్యపై దాడి చేసిన నిందితుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.. ఈ సంఘటనపై కురవి ఎస్ఐ తో మాట్లాడిన వివేక్, రోశయ్య పై దాడి చేసిన భూపాల్ రెడ్డి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తక్షణమే జర్నలిస్టు రోశయ్యకు క్షమాపణ చెప్పాలని బహుజన మేధావి డాక్టర్ వివేక్ డిమాండ్ చేశారు.లేనియెడల రోశయ్య కు న్యాయం జరిగే వరకు ఎలాంటి పోరాటానికైనా వెనకడుగు వేసే సమస్య లేదని తేల్చి చెప్పారు.

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**గొల్లపెల్లి (మన వెలుగు) జూన్ 08 :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల గుంజపాడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ధర్మపురి శాసనసభ సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం రాజ్ భవన్ లో 12 గంటల 30 నిమిషా లకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టపాసులు పేలు స్తూ స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాలి

- సిపిఎం నాయకులు దండి రాములు



**పినపాక (మన వెలుగు) జూన్ 08 :** అశ్వాపురం: మండలంలోని మొండికుంట సమీపంలో ఉన్నటువంటి కాకతీయులనాటి తుమ్మల చెరువులో బోటు సౌకర్యం కల్పించడం సంతోషమే కానీ వచ్చే పర్యటకులకు సౌకర్యాలు సరిగా లేక చెరువు సందర్శించడానికి వచ్చినటువంటి పర్యటకులు ఇబ్బంది పడుతున్నారని వచ్చిన పర్యాటకులు చెరువులో బోటింగ్ చేయడానికి చిన్న బోట్లు రెండు ఉండటం వలన పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారని దీనిపై ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి తుమ్మలచెరువును ఇంకా పర్యటకంగా అభివృద్ధి చేయాలని అదేవిధంగా చెరువు దగ్గర పర్యటకులకు మంచి పార్క్ ఏర్పాటు చేయాలని పర్యటకులకు సౌకర్యాలు మరియు చెరువు దగ్గరికి రోడ్డు సౌకర్యం సరిగా లేక పర్యటకులు ఇబ్బంది పడుతున్నారని వచ్చిన పర్యటకులకు కనీస సౌకర్యాలు వాటర్ మహిళలకు వాష్ రూమ్స్ సౌకర్యం పర్యటకులు పిల్లలకి తిను బండారాలు అందే విధంగా అధికారులు స్పందించిపర్యాట కులకు ఇబ్బందులు లేకుండా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని అశ్వాపురం మండలం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దండి రాములు ప్రభుత్వాన్ని కోరారు.

# గర్భిణీ నరకయాతన - రోడ్డులేక కిలోమీటర్లు జట్టిలో మోసుకెళ్లిన గ్రామస్థులు



**పినపాక (మన వెలుగు) జూన్ 08 :** పినపాక : మండలంలోని టీ కొత్తగూడెం పంచాయతీ పరిధిలోని ఉమేష్ చంద్ర నగర్ ఆదివాసి గూడెంలో పురిటి నొప్పులతో గర్భిణీ స్త్రీ అవస్థలు కాలం మారిన.. ప్రభుత్వాలు మారిన.. ఎంత అభివృద్ధి చెందినా ఆ ప్రాంతంలో మాత్రం ఇంకా ఆ గ్రామస్థులకు అవస్థలు తప్పడంలేదు. అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్లాలంటే వారు కిలోమీటర్లు నడవాల్సిందే మరి. మారుమూల ప్రాంతం ఏజెన్సీలోని గ్రామానికి రోడ్డు మార్గం లేక అనారోగ్యం పాలైన ఓ నెలల గర్భిణీని అత్యవసర పరిస్థితిలో రెండు కిలోమీటర్ల మేర జట్టిలో మోసుకెళ్లారు. గ్రామానికి 108 వచ్చే పరిస్థితి లేదు ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్ల నిర్మాణం చేపట్టి మారుముల గ్రామాల ప్రజలను ఆదుకోవాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

## - కాలనీ అభివృద్ధికై పాటుపడుతా బింగి యోగేష్ యాదవ్



**హైదరాబాద్ సిటీ ఇంచార్జ్ (మన వెలుగు) జూన్ 08 :** గత మూడు సంవత్సరాలుగా జరగని ఎన్నికలను చెంగిచర్ల చిన్న క్రాంతి కాలనీ వాసులు మొత్తం ఏకమై జరిపించడం చాలా శుభసూచకం అని బింగి యోగేష్ యాదవ్ అన్నారు. గత వారం రోజుల క్రితం ముగిసిన కాలనీ ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్ష, కార్యదర్శి,ట్రెజర్ల ప్రమాణ స్వీకారం ఆదివారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారానికి బోడుప్పల్ మాజీ డిప్యూటీ నియర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ నెంబర్ రంగ బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త ప్రభాకర్ గౌడ్, బోడుప్పల్ బిజెపి ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఏర్పుల మహేష్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాసాల కుమార్ యాదవ్, కాంగ్రెస్ యువ నాయకులు బింగి యోగేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చుట్టుపక్కల కాలనీ వాసులకు రెండుసార్లు కాలనీ ఎన్నికలు జరిగాయి. కానీ చిన్న క్రాంతి కాలనీలో కొన్ని విభేదాల వల్ల నిర్వహించక పోవడంతో కాలనీ వాసులు మొత్తం ఏకమై ఏ ఒక్క రాజకీయ నాయకుని ప్రమేయం లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవడం చాలా ఆనంద దాయకం. ఎన్నికల్లో గెలుపు, ఓటమిలు సహజం, కాబట్టి ఓడిపోయిన వారు కృంగిపోకుండా,గెలిచిన వారికి సహకరించి కాలునీ అభివృద్ధిలో తోడ్పాటుగా నిలవాలని సూచించారు. కాలనీ అభివృద్ధి విషయంలో గెలుపొందిన కమిటీ సభ్యులు, కాలనీ వాసులను కలుపుకొని సమస్యలపై బోడుప్పల్ అధికారులకు వినతి పత్రాలు అందించినట్లయితే వాటిని నెరవేర్చే దిశగా మా వంతు మేము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఉన్నటువంటి డ్రైనేజీ, రోడ్లు, నీటి సమస్యలను పరిష్కరించాలని గెలుపొందిన కమిటీ సభ్యులు నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. దాంతో పాటుగా చిన్న క్రాంతి కాలనీకి కాలనీ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు సానుకూలంగా స్పందించారు.

# సిరి పిల్లల ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**మెట్‌పల్లి (మన వెలుగు) జూన్ 08 :** మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో ఆదివారం రోజున సిరి పిల్లల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య పిల్లలకు 117 మంది వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలుక చైతన్య మాట్లాడుతూ నేడు మనం తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని సూచించారు. ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ చిలుక చైతన్యను బండలింగాపూర్ గ్రామస్థులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గండి హనుమాన్ చైర్మన్ ఇనుగు రామాంజనేయం, మాజీ సర్పంచ్ జంగా గంగస్వామి, మాజీ ఉప సర్పంచ్ జంగిటి రాజేందర్, విడిసి చైర్మన్ చెప్పాల రాజం, వెల్లుల్ల మాజీ సర్పంచ్ గూడూరు తిరుపతి, అంగరి గంగాధర్, క్యాషియర్ బాస నరేందర్, నాయకులు పడకండి జనార్ధన్, అల్లే అంగరి శంకర్, సత్యనారాయణ, పడాల కిషన్, సోనాయిలా శేఖర్, జంగిటి రమేష్, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నేతకు మంత్రి పదవి వరించింది



**ధర్మపురి :** తెలంగాణ కొత్త మంత్రులు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారిచేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. సీఎం రేవంత్ సారథ్యంలో అన్ని వర్గాలకు అవకాశాలు దక్కుతున్నాయని చెప్పారు.. మాదిగ సామాజికవర్గం తరపున కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అడ్లూరి లక్ష్మణ్.మంత్రివర్గంలో స్థానం దక్కడంపై ధర్మపురి కాంగ్రెస్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ఆదివారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో స్థానం దక్కడం సంతోషంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేశారు. ఇది జీవితంలో మరిచిపోలేని రోజుగా భావిస్తున్నానని.. తన లాంటి సామాన్య కార్యకర్తకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వడం అదృష్టం అన్నారు. సీఎం రేవంత్ సారథ్యంలో అన్ని వర్గాలకు అవకాశాలు దక్కుతున్నాయని చెప్పారు.. మాదిగ సామాజికవర్గం తరపున కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అడ్లూరి లక్ష్మణ్.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతూ మృతి



**జూబ్లీహిల్స్ ప్రతినిధి (మనవెలుగు) జూన్ 08 :** గత కొద్ది రోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గారు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం తుది శ్వాస విడిచారని ఏఐజీ డాక్టర్లు ప్రకటించారు తదనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పలువురు మంత్రులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ మాజీ మంత్రులు కేటీఆర్ కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల వివిధ ఎమ్మెల్యేలు, పలు పార్టీల నాయకులు జూబ్లీహిల్స్ పలు డివిజన్ల సీనియర్ టిఆర్ఎస్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున వారి అంతిమయాత్రలో పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు వారు చేసిన కార్యక్రమాలు వారితో ఉన్న సన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ పలువురు నాయకులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మహిళా చట్టాలపై అవగాహన సదస్సు




**జగిత్యాల (మన వెలుగు) జూన్ 08 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో 16 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, హరి ఆశోక్ కుమార్ ,పి.హన్మంత రెడ్డి లు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై మాట్లాడుతూ కార్యాలయాల్లో,కంపెనీల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగినులు ఎవరైనా వేధింపులకు గురైతే ధైర్యం గా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు. నిందితులకు రూ.50 వేల జరిమానా తో పాటు పదోన్నతులు నిలిపి వేయడం,సస్పెన్షన్,కు కమిటీ సిఫార్సు చేస్తే జిల్లా అధికారి అమలు చేస్తారన్నారు.బాధిత మహిళ క్రిమినల్ కేసు పెట్టాలని కోరితే ఆమెకు అధికారులు పూర్తిగా సహకరించాలన్నారు. సఖి కేంద్రం ను వినియోగించు కోవాలన్నారు.ఈ సదస్సులో రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మంత్ రెడ్డి,శ్రావణి సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్, మహిళా సంఘాల జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,సింగం పద్మ,బక్కశెట్టి లక్ష్మీ, బైరి రాధ,విజయ,తదితరులు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి ఆరుగురు జల సమాధి



**భూపాలపల్లి :** అంబటిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో రెండు రోజుల క్రితం పెళ్లి వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో బంధువులు అంతా కలిసి సరదాగా గడిపారు. శనివారం సాయంత్రం ఏడుగురు చిన్నారులు మేడిగడ్డ బ్యారేజ్ చూడడానికి వెళ్లారు. అక్కడ గోదావరిలో ఈతకు వెళ్లి లోతు గమనించ కుండా అందులో మునిగిపోయారు. అలా ఒకరి వెంట మరొకరు మొత్తం ఆరుగురు గల్లంతయ్యారు. ఒడ్డున ఉన్న బాలుడు పరుగులు పెడుతూ వెళ్లి సమీపంలో ఉన్న వారికి సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న వారంతా వారిని కాపాడేందుకు ప్రయత్నం చేశారు. కానీ ఫలితం దక్కలేదు. అప్పటికే వారంతా గల్లంతయ్యారు.విషయం తెలిసిన వెంటనే పోలీసులు స్థానిక గజ ఈతగాళ్ళ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం %ాణ=ఖీ% సిబ్బంది అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.. ఈ క్రమంలో గల్లంతైన ఆరుగురి మృతదేహాలను సహాయక బృందాలు వెలికి తీశాయి. మృతులు మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామానికి చెందిన రక్షిత్, సాగర్, శివమనోజ్, మహాముత్తారంకు చెందిన రాహుల్, మధుసూదన్, రాంచరణ్ గా గుర్తించారు. ఈతకు వెళ్లి అంతా జల సమాది అయ్యారు. మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మహదేవాపూర్ ఆస్పత్రికి తరలించారు. పోస్టు మార్టం అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు డెడ్ బాడీస్ అప్పగించారు.పెళ్లి వేడుక జరిగిన రెండు రోజులకే ఆ ఇంట్లో రోదనలు మిన్నంటాయి. మృతుల తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల ఆర్తనాథాలతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు విచారం వ్యక్తం చేశారు. మీ మృతుల కుటుంబసభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు.

# పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కాళేశ్వరంపై క్లారిటీ



కాళేశ్వరంపై ప్రభుత్వం చేస్తున్న విమర్శలకు పిన్ టు పిన్.. కౌంటర్ ఇచ్చారు మాజీ ఇరిగేషన్ మంత్రి హరీశ్‌రావు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో కాళేశ్వరంపై క్లారిటీగా వివరించారు. ఈ ప్రాజెక్ట్ తెలంగాణకు జీవధార లాంటిదన్నారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదన్నారు. కాళేశ్వరం అంటే.. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్‌హౌస్‌లు అన్నారు. 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 141 టీఎంసీల స్టోరేజీ, 240 టీఎంసీల నీటి వినియోగం ఇవన్నీ కాళేశ్వరంలో భాగమన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై బీఆర్ఎస్‌పై నిందలు వేస్తున్నాయని, 2 పిల్లర్లు కుంగితే, ప్రాజెక్ట్ మొత్తం కుంగినట్టు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు హరీష్ రావు.2007లో ప్రాణహిత చేవేళ్లకు శంకుస్థాపన చేసి.. నాలుగేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్న కాంగ్రెస్.. 8 ఏళ్లలో కనీసం ప్రాజెక్ట్‌కు అనుమతులు తేలేదని విమర్శించారు హరీష్‌రావు. కాళేశ్వరంతో అనేక చెరువులు, చెక్ డ్యాంలు నింపామన్నారు. కాళేశ్వరం నీళ్లతోనే తెలంగాణలో సాగు పెరిగిందని చెప్పారు.కాళేశ్వరంపై బీఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేస్తోందని టీవీ9తో చెప్పారు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. ఏడాదికి 10 టీఎంసీలకు మించి వాడుకోలేదని, 38 వేల కోట్లతో పూర్తయ్యే ప్రాణహిత చేవెళ్లను పక్కన పెట్టి..లక్ష కోట్లు వృధా చేసి కాళేశ్వరం కట్టారని విమర్శించారు.ఇదిలా ఉండగా, మంత్రి ఉత్తమ్ వ్యాఖ్యలకు హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. కాళేశ్వరంపై దుష్ప్రచారాన్ని ఆధారాలతో సహా నిరూపించామని, అయినా ఉత్తమ్ అబద్ధాలు మాట్లాడుతున్నారని చెప్పారు. కమీషన్ల కోసం పనులు మొదలుపెట్టి వదిలేయడం తమకు అలవాటు లేదన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఇప్పటికైనా గోబెల్స్ ప్రచారం మానుకోవాలన్నారు హరీష్‌రావు.కాళేశ్వరంతో తెలంగాణకు మేలు జరిగిందని బీఆర్ఎస్ అంటుంటే.. కాళేశ్వరంతో ఉపయోగమే లేదని, పైగా ప్రాణహిత-చేవేళ్ల కట్టకుండా నష్టం చేశారని కాంగ్రెస్ అంటోంది. మొత్తానికి కాళేశ్వరం మంటలు ఇప్పట్లో చల్లారేలా లేవు. కాళేశ్వరం కమిషన్ ముందు హరీశ్, కేసీఆర్ విచారణకు హాజరైన తర్వాత.. ఇంకేం జరుగుతుందోనని ఉత్కంఠగా మారింది.

# యువతకు స్ఫూర్తి భగత్ సింగ్



భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28-1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, కరుడుకట్టిన ఉద్యమకారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమము లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్‌గా నేటికీ కొనియాడ బడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝూట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్, విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి “భక్తుడు” అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు  తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికిదిగిన భగత్‌సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్నచిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి “ఏం చేస్తున్నావ్ నాన్నా” అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్  “తుపాకులు నాటుతున్నా” అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం  మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలాలజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్‌లోని వర్థమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది. భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపిం చారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది.అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహెూర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని,  జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు.  ఫలితం గా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. ఝొతీతీఝత్ శీట జుఇవఙబ్ఆశీఅ ాఅ ావత్‌వఅఎవ ాట ణమ్ఙ్ఠ్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహెూర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయస్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ ఇలా శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింహ్ 2. సుఖఃదేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీలాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయదేవ్ కపూర్ 7. కమల్నాథ్ తివారిలకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్‌లను విడిచిపెట్టారు. విచారణలో ఉన్నవారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహెూర్ లోని సెంట్రల్ జైలు లో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హతమార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్, మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయన్ను ఉరితీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరితీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల  చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరితీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని..సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. భగత్ సింగ్ వీర మరణం వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యోద్యమము వైపుకు మరల్చింది.భగత్ సింగ్ మరణం భారత స్వాతంత్ర్యోద్యమ కొనసాగింపుకు సాయపడేలా వేలాది మంది యువకుల్లో స్ఫూర్తిని నింపింది. ఆయన ఉరి అనంతరం ఉత్తర భారతాన పలు ప్రాంతాల్లో బ్రిటీష్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి.

# మానవ సేవలో శాస్త్ర సాంకేతిక పాత్ర

నేడు ప్రపంచవ్యాప్తంగా 75వ ‘ప్రపంచ వాతావరణ శాస్త్ర సంస్థ’ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్న వేళ 2025 ఏడాదిని “ముందస్తు హెచ్చరికల వాతావరణశాస్త్ర సాంకేతికతలో గ్యాప్‌లను తగ్గించడం” అనే ఇతివృత్తం తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నాయి. తీవ్రమైన ప్రమాదకర వాతావరణ పరిస్థితులు ముందస్తు తెలుసుకోవడం వల్ల జరగనున్న ఆస్తి ప్రాణ నష్టాలను తగ్గించడానికి మానవాళికి సరైన సమయం దొరకడం, నష్ట నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతూ వస్తున్నది. వాతావరణ హెచ్చరికల రంగంలో వస్తున్న నూతన విప్లవాత్మక మార్పులను స్వాగతిస్తూ, మరింత ముందంజ వేయడానికి ప్రతి ఏట 23 మార్చిన “ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం” లేదా “వరల్డ్ మెటీరియోలాజికల్ డే” నిర్వహించడం ఆనవాయితీగా మారింది. హరికేన్లు, అకాల వర్షాలు, కరువుకాటకాలు, మండుటెండలు, తుఫాన్లు, తీవ్రమైన గాలుల లాంటి వాతావరణ ప్రతికూల పరిస్థితులను ముందుగానే ఖచ్చితమైన అంచనాలతో పసిగట్టడంతో పాటు ఆయా ప్రాంతాల ప్రభుత్వాలు, ప్రజలను ముందస్తు హెచ్చరించడం నిరంతరం కొనసాగడానికి నవ్య వాతావరణ శాస్త్ర సాంకేతికతలు, ఏఐ టెక్నాలజీలను వినియోగించడం నేటి మానవాళికి వరంగా మారింది. గతంలో రేడియో లేదా ప్రభుత్వ యంత్రాంగాల ద్వారా వాతావరణ ప్రతికూలాల హెచ్చరికలు జరుగుతూ ఉండేవి. నేటి డిజిటల్ యుగంలో క్షణాల్లో హెచ్చరికల వార్తలు ప్రజల ముంగిట్లో ప్రత్యక్షం కావడంతో నష్ట నివారణ విజయవంతంగా జరుగుతున్నది. 2025 ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం ఇతివృత్తంగా “అన్ని కాలాలకు, అన్ని వర్గాల ప్రజలకు కొలతలు” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. ‘మీటర్ కన్వెన్షన్’ ఏర్పడి నేడు 150వ వార్షికోత్సవం జరుపుకుంటున్న వేళ ఈ ఇతివృత్తం అధిక ప్రాధాన్యతను సంచరించుకున్నది. నేడు పర్యావరణ కాలుష్యం కోరలు చాస్తున్న వేళ అకాల వర్ష వడగళ్లు, తీవ్రమైన రువుకాటకాలు, ఆకస్మిక పెను తుఫాన్లు మంచు వర్షాలు, అడవుల్లో కార్చిచ్చులు, అపరిమిత ఉష్ణోగ్రతలు లాంటి వాతావరణ మార్పులను ముందుగానే పసిగట్టి ప్రజలను చైతన్య పరచడం జరుగుతోంది. ప్రజల ప్రాణాలు కాపాడడం, జీవనోపాధులను పరిరక్షించడం, పౌరసమాజాన్ని అన్ని వేళ్ల జాగరూకతతో ఉంచడం, అత్యవసర సేవలను సిద్ధం చేయడం, విపత్తు నివారణ విభాగాలను సర్వ వేళల్లో సిద్ధంగా ఉంచడంలో ముందస్తు వాతావరణ హెచ్చరికలు తోడ్పడుతున్నాయి. నేటి ప్రపంచ దేశాల్లో దాదాపు 108 దేశాలు ఆధునిక వాతావరణ శాస్త్ర సాంకేతికతలను వినియోగిస్తున్నప్పటికీ అల్పాదాయ దేశాల్లో నేటికీ పరిస్థితులు భిన్నంగానే ఉన్నాయి. గత కొన్ని ఏళ్లలో దాదాపు 39 శాతం వరకు ముందస్తు హెచ్చరికల వ్యవస్థల్లో అభివృద్ధి సాఘధించడం గమనార్హం. నేటి విపరీత పరిస్థితుల్లో వాతావరణ ప్రతికూల మార్పులు, తీవ్రమైన వాతావరణ ప్రతిచర్యలకు సమాధానంగా ప్రపంచ దేశాలు ప్రభుత్వాలు, వాతావరణ శాస్త్ర అత్యాధునిక పరిశోధనా సంస్థలు, వాతావరణ శాస్త్ర విభాగాలను పదును పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని తెలుసుకోవాలి. వాతావరణ ప్రతికూల మార్పుల వెనుక దాగి ఉన్న కారణాలతో పాటు వాటిని ప్రతిఘటించడం, ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండడం, కనిష్ట నష్టాలను నమోదు చేసుకోవడం లాంటి అంశాలకు అవగాహన పర్చుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలి. వాతావరణ విధ్వంసాలను అరికట్టడానికి కార్బన్ ఉద్గారకాలను తగ్గించడం, మొక్కలు నాటడం, పర్యావరణ హిత పాలసీల అమలు, పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలు, అవగాహనలు కొనసాగుతూనే ఉండాలి. ప్రభుత్వ వాతావరణ శాస్త్ర విభాగం ద్వారా వాతావరణ హెచ్చరికలు, తుఫాన్ల ముందస్తు అంచనాలు, విపత్తు నివారణ వ్యవస్థల నిర్వహణలు, భూకంపాల తీవ్రత హెచ్చరికలు, పరిశోధనల్లో ముందడుగులు, సమాచార గణాంకాల విశ్లేషణలు, సముద్ర వైమానిక తోడ్పాట్లు, ప్రజా చైతన్యాలు నిరంతరం జరిగితేనే ప్రపంచ మానవాళి సురక్ష జరుగుతుందని తెలుసుకుందాం.